بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 11.12.2015 (Telugu)**

**ప్రపంచము నేడు అగ్ని గుండము అంచున నిలబడి యున్నది. ఎప్పుడైనా పరిస్థితులు మారి అది అందులో పడవచ్చును. ఇటువంటి సమయంలో ప్రపంచమును అగ్నిలో పడకుండా రక్షించుటకు ప్రయత్నించుట, శాంతి, సామరస్య కార్యమును చేయుట ఒక అహ్మదీ కర్తవ్యము. అహ్మదీ మాత్రమే చేయగలడు. ప్రపంచ శాంతి, సామరస్యానికి ప్రమాదము ఇస్లాంతో కాదు ఇస్లాం వ్యతిరేకుల ద్వారా పొంచియున్నదని మనము మన బోధన, ఆచరణతో చెప్పవలసియున్నది.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 11.12.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ఇస్లాం బోధనలో గల జిహాద్, ఇతర ఆదేశముల వల్లనే ముస్లిములు కఠినత్వమునకు ఆసక్తులైనారని గత కొద్ది రోజుల క్రితం ఇక్కడి పత్రికలలో వ్యాసము వ్రాసే వ్యాసకర్తలు వ్రాసిరి. ఒక ఆస్ట్రేలియన్ రాజకీయ వేత్త కూడ ఇట్లనే అనెను. ఇస్లామీయ ఆదేశముల గురించి కొద్ది రోజుల క్రితం యు.కె. ప్రభుత్వ రాజకీయ వేత్త కూడ ఇస్లాంలో కొంత మేరకు కఠినమును కోరే ఆజ్ఞలు, కఠినముగా వ్యవహరించు ఆదేశములు యున్నవి, అందుకే ముస్లిముల ఆసక్తి కఠనత్వము వైపు గలదని అన్నాడు. సరే ఇతర మతాలలో కూడ కఠనత్వము గురించి కొంత బోధన, కొన్ని ఆదేశములున్నవి. కాని వాటిని నమ్మేవారు ఇప్పుడు వాటిని ఆచరించడం లేదు లేదా వాటిలో పరిస్థితుల కనుగుణంగా మార్పులు చేసుకున్నారు, కాలము ప్రకారము ఆ బోధనను మరల్చుకున్నారని వాఖ్యాతలు, వ్రాసకర్తలు వ్రాయుదురు. వారి వ్యాఖ్యానముతో వారి బోధన దేవుడు పంపిన బోధన ప్రకారము లేదు, మానవులు సిద్ధము చేసిన బోధనగా మారినదను విషయము మాత్రం నిరూపితమైనది. ఇది కావలసియుండెను. ఎందుకనగా ఆ బోధనల కొనసాగింపు లేదా వాటిని ప్రళయ దినము వరకు ఆచరించే విధముగా పుట్టించినట్లు దేవుని వాగ్దానము లేదు. కాని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ వాగ్దానము إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ۝ అనగా నిశ్చయముగా మేమే ఈ స్తోత్రము (ఖుర్ఆన్) ను దింపితిమి. నిశ్చయముగా మేమే దీనిని రక్షింతుము అని చేసినప్పుడు దానికి అనుగుణంగా ఏర్పాట్లు కూడ చేసెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సూక్తిని వివిధ సందర్భములలో, వివిధ పుస్తకములలో విశ్లేషించిరి. ఒక చోట వారిట్లనిరి. ఆది నుండి అల్లాహ్ తాలా సాంప్రదాయమేమనగా ఒక జాతిని ఒక కార్యము నుండి నివారించినప్పుడు వారిలో కొందరు తప్పక ఆ కార్యమునకు పాల్పడుదురను నిర్ణయము తప్పక యుండును. తౌరాత్, ఇతర దైవ గ్రంథములలో మార్పు చేర్పులకు పాల్పడకూడదని అతడు తౌరాత్‌లో యూదులను ఆదేశించెను. కనుక వారిలోని కొందరు మార్పులు చేర్పులు చేసిరి. కాని పవిత్ర ఖుర్ఆన్‌లో మీరు పవిత్ర ఖుర్ఆన్‌ను మార్చకూడదని అనబడక ఈ వాగ్దానము చేయబడెను. إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ۝ మరల వారిట్లనిరి. ఒక జాతి పుట్టినప్పుడు ఈ బోధనను ప్రపంచము నుండి చెరిపి చేయుటకు ప్రయత్నించును అప్పుడు అల్లాహ్ తాలా ఆకాశము నుండి తన

ఒక దూత ద్వారా దీనిని రక్షించునని ఈ సూక్తి స్పష్టముగా తెలుపుచున్నది. కనుక అప్పుడప్పుడు వీరు ఖుర్ఆన్ బోధనను విమర్శించి ఈ బోధనను చెరపదలచిరి. ఎందుకనగా వారి బోధన చెరిగిపోయినది లేదా పుస్తకముల వరకు పరిమితమైనది. నేడు వాట్స్ ఆప్ మొ॥ వాటి మీద సంసదేశము పంపు లేదా ట్వీట్ చేసే పద్ధతులు కొనసాగుచున్నవి. కొద్ది రోజుల క్రితం దీనిపై ఒక చిన్న ఫిలిం నడుచుచుండెను. అందులో ఇద్దరు యువకులు పైన ఖుర్ఆన్ అని వ్రాసి యున్న పుస్తకము నుండి కొన్ని సూక్తులను ఈ బోధన ఇలా యున్నదని చదివి వినిపించుచుండిరి. పైన వ్రాసి యున్న ప్రకారము ఇది పవిత్ర ఖుర్ఆన్ బోధన అని తెలిసిన ప్రతి ఒక్కరు ఇస్లాం బోధనను దూషించేవారు. కొంత సమయము తరువాత ఆ యువకులు ఆ పుస్తక అట్ట తొలగించి, ఇది బైబిల్ అయినందున మేము చదువుచున్నది ఇస్లాంది కాక బైబిల్ బోధన చూపిరి. అప్పుడు వారిలో ఎవరు ప్రతికూల వ్యాఖ్యానము చేయలేదు. ఇస్లాం నామము రాగానే వెంటనే ప్రతికూల అభిప్రాయము. అందుకే అందరు హాస్యించి మౌనము వహించిరి. ఇది వారి పరిస్థితి. ఒక ముస్లిం తప్పుడు పని చేసినచో దానిని ఇస్లాంనకు అంటగట్టుదురు. ఇతర ధర్మమునకు చెందినవాడు చేసినచో పాపం అమాయకుడు, పిచ్చివాడని అందురు. ఇస్లాం పేరున కొన్ని ముస్లిం సంస్థల తప్పుడు ఆచరణ నిస్సందేహంగా ఇస్లాంను అపనిందకు గురిచేసినదని మేము నమ్ముతాము. కాని ఇందుకు పవిత్ర ఖుర్ఆన్ బోధనను విమర్శించుట, అతిగా ప్రవర్తించుట కూడ ఇస్లాంనకు వ్యతిరేకంగా హృదయ కోపము, అసూయ అగును. నేడు ఒక అమెరికా అధ్యక్ష్య పదవి అభ్యర్థి ఇస్లాం, ముస్లిములకు వ్యతిరేకంగా మాట్లాడడం కూడ ఇందుకొక అతి బహిరంగ విషయము.

ఇస్లాం గురించి వీరికి ఇష్టము వచ్చినట్లు చెప్పుకోవచ్చును. కాని ఇస్లాం అందమైన బోధనను ఏ ధర్మ బోధన లేదా వారు సిద్ధము చేసిన చట్టము కూడ ఎదురించలేదు. మేము పరిస్థితులకనుగుణంగా చట్టము చేసినామని వీరందురు. అల్లాహ్ తాలా కూడ ఈ కాలములో తన వాగ్దానము మేరకు ఒక ప్రతినిధిని పవిత్ర ఖుర్ఆన్ రక్షణ కొరకు పంపెను. వారు ఇస్లాం అందమైన బోధనను మనకు తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ మరో పేరు జిక్ర్. ఆరంభ కాలములో మానవునిలో దాగియున్న, నిర్లక్ష్యమునకు గురి అయిన సత్యములను, సామర్థ్యములను గుర్తు చేయుటకు ఇది వచ్చెను. ఈ అల్లాహ్ తాలా గట్టి వాగ్దానము اِنَّا لَهٗ لَحٰفِظُوْنَ మేరకు ఈ కాలములో కూడ ఆకాశము నుండి ఒక బోధకుడు వచ్చెను. అతడు اٰخرين منهم لما يلحقوا بهم నకు ప్రతీక. మీ మధ్య మాట్లాడుచున్న వాడే అతడు. కనుక ఈ సంస్థను గౌరవించిన అనగా వారి జమాఅత్‌లో చేరినవారికి శుభాకాంక్షలు. .

మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా తన వాగ్దానము మేరకు పవిత్ర ఖుర్ఆన్ గొప్పతనమును స్థాపించుటకు 14వ శతాబ్ద ఆరంభములో నన్ను పంపెను. మరల ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ సహాయ, సహకారములు మా వెంట యున్నవి. ఇవి నేడు మరో ధర్మ ఆచరునికి అందుబాటులో లేవు. ఖడ్గ బలముతో ఇస్లాంను వ్యాపించు ప్రకటన చేయువారు వాస్తవానికి ఇస్లాం విరుద్ధ శక్తుల సాధనాలు. ఈ కాలము ఖడ్గముతో జహాద్ చేయు కాలము కాదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పష్టముగా మనకు తెలిపినారు. శత్రువు ఇస్లాంను ఖడ్గ బలముతో అంతము చేయుటకు ప్రయత్నించినందున ఇస్లాం ఆరంభ కాలములో నియమిత షరతులకు లోబడి ఖడ్గముతో జహాద్ చేయు అనుమతి లభించి యుండెను. ఇస్లాం శాంతి, ప్రేమ బోధనతో నిండియున్నది. పరస్పర రక్తపాతము, వర్గపోరు వలన మీరు ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్నారని ముస్లిములకు కూడ చెప్పవలసి యున్నది. నిస్సందేహంగా మన దగ్గర అధిక వసతులు లేవు. కాని ప్రెస్, మీడియా ద్వారా ఎంత వరకు చేయగలమో అంత వరకు ప్రతి దేశము, నగరములో చేయవలెను. ఇప్పుడు ప్రపంచానికి ఇస్లాం నిజమైన ముఖము చూపవలసిన అవసరము ఎంతైనా యున్నది.

కొద్ది రోజుల క్రితం బ్రిటిష్ పార్లమెంట్‌లో గలాస్కో కు చెందిన ఒక ఎం.పి. ఇస్లాం వాస్తవమును అహ్మదియ్య జమాఅత్ సూచనతో చెప్పుచు ఇస్లాం శాంతి, సామరస్య బోధనను అహ్మదీ ముస్లిములు పాటించుచున్నారు, గలాస్కోలో వారొక పీస్ సింపోజియంను నిర్వహించగా నేను అందులో పాల్గొన్నానని చాలా ప్రశంసించినాడు. సమాధానముగా అక్కడే కూర్చున్న హెూమ్ కార్యదర్శి కూడ అహ్మదీయులు ప్రవేశపెట్టుచున్న ఇస్లాం ఇస్లామీయ కఠినులకు భిన్నముగా య్యున్నది, అహ్మదీయులు నిజముగానే శాంతి ప్రియులైన పౌరులు, వాస్తవానికి అహ్మదీయులు ఏదో క్రొత్త బోధనను కాక పవిత్ర ఖుర్ఆన్ బోధించుచున్న బోధననే ప్రవేశపెట్టుదురని అనిరి. కొద్ది రోజుల క్రితం నేను జాపాన్‌లో యుండగా విద్యావంతులైన ప్రజల అభిప్రాయము కూడ ఇటులనే యుండెను. ఒక క్రైస్తవ పాద్రి ఇట్లనెను. పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా మీరు ప్రవేశపెట్టుచున్న బోధనను తెలుసుకొను అవసరము జాపానీయులకే కాక ప్రంచానికి యున్నది. మంచి ప్రణాళిక రచించి ఈ విషయమును తాజాగా వుంచు బాధ్యత జాపాన్ జమాఅత్‌ది. ఇదే విధముగా ఇక్కడ యు.కె.లో కూడ, ఇతర దేశములలో హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా లభించిన ఇస్లాం అందమైన బోధన భావమును వ్యాపించవలెను.

ఈ కాలములో పవిత్ర ఖుర్ఆన్ రక్షణ కార్యమును అల్లాహ్ తాలా మీతో తీసుకొనెను. హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో పని తీసుకున్నాడు. ప్రతి అహ్మదీయుని కార్యము ఇదే. ప్రతి ప్రాంతము, ప్రతి వ్యక్తి వద్దకు ఈ సందేశమును అందించుము. ప్రతి చోట ఈ కార్యమును నిర్వహించుచు వారి అలైహిస్సలాం బైఅత్‌లో వచ్చిన హక్కును చెల్లించుము. ఇస్లాం శాంతియుత బోధన అందమును వ్యక్తపరచు పలు ఉదాహరణలను నేనిప్పుడు ప్రస్తావింతును.

ఒక చోట పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఇట్లు నుడివెను. لَآاِكْرَاهَفِي الدِّيْنِ ధర్మములో నిర్బంధము వుండరాదు. మరల ఇట్లనెను. وَلَوْ شَاءَ رَبُّكَ لَاٰمَنَ مَنْ فِي الْاَرْضِ كُلُّهُمْ جَمِيْعًا. اَفَاَنْتَ تُكْرِهُ النَّاسَ حَتّٰى يَكُوْنُوْا مُؤْمِنِيْنَ (యూనుస్: 100) అనగా నీ ప్రభువు కోరియుండినచో భూమిలో నివసించు వారందరు ఏకముగా విశ్వసించి యుండేవారు. మనుజులు విశ్వసించవలెనని నీవు వారిని బలవంతము చేయగలవా ? హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. ఇస్లాం ఎన్నడు బలవంతమును బోధించలేదు. ఇప్పుడు ఆ౦హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కూడ అల్లాహ్ తాలా ఇట్లనెను. అల్లాహ్ తాలా కొరినచో لَاٰمَنَ مَنْ فِي الْاَرْضِ كُلُّهُمْ جَمِيْعًا భూమిపై యున్న వారందరు విశ్వసించేవారు. కాని అల్లాహ్ తాలా కోరలేదు. అందుకే ఆ౦హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోరినను నీవు చెప్పినను ఇది జరగదని అల్లాహ్ తాలా చెప్పెను. కనుక ఈ విషయమును సదా గుర్తుంచుకోవలెను. ఇస్లాంలో బలవంతము లేదని చాలా స్పష్టముగా ఈ బోధన నిరూపించును.

మరల వారిట్లనిరి. ఇస్లాం యుద్ధములు మూడు రకాలను దాటి లేవు. అనగా ఇస్లాం యుద్ధములు మూడు రకాలు. కఠినత్వము చేయవలెనని ఇస్లాంలో అనుమతి లభించినప్పుడు రక్షణాత్మక అనగా ఆత్మ రక్షణ, స్వయం పాలన కొరకు. (తమ రక్షణ కొరకు నిలువరించుటకు, మీపై దాడి చేయబడినప్పుడు మీరు ఆయుధము పట్టవచ్చును) (2) లేదా శిక్షగా అనగా హత్యకు బదులు. (ఒకరిని శిక్షించుటకు, ఇతరులు దాడి చేసినప్పుడు లేదా హత్య చేసినప్పుడు శిక్షలో బాగంగా యుద్ధమైనను లేదా ఇతర పరిస్థితులు అయినను ఆయుధము ఉపయోగించబడెను. శిక్షించబడెను లేదా హతమార్చబడెను) (3) మూడవది స్వాతంత్రమును స్థాపించుటకు అనగా ముస్లిం అయినందుకు హతమార్చేవారి శక్తిని బలహీనపరచుటకు. ధర్మమును వ్యాపింపజేయుటకు ఖడ్గము లేపకూడదని పవిత్ర ఖుర్ఆన్‌లో స్పష్టముగా యున్నది. ధర్మ స్వంత ప్రత్యేకతలను ప్రవేశపెట్టుము. పుణ్య ఆదర్శములతో తమ వైపు ఆకర్షించుము. ఇస్లాం ఆరంభములో ఖడ్గ ఆదేశము లభించినదని భావించకుము. ఎందుకనగా ధర్మమును వ్యాపింపజేయుటకు

ఖడ్గము లేపబడలేదు. శత్రువు దాడుల నుండి తమను తాము రక్షించుకొనటుకు లేదా శాంతిని స్థాపించుటకు ఖడ్గ ఆదేశము అందెను. కాని ధర్మము కొరకు బలవంతము చేయుట ఎన్నడు నిర్ణయించబడలేదు. ముస్లిములనబడి ఇస్లాంను ఖడ్గ బలముతో వ్యాపింపజేయాలని కోరువారు వాస్తవానికి ఇస్లాం స్వంత ప్రత్యేకతలు తెలియనివారు. ధర్మ ప్రత్యేకతలను ప్రవేశపెట్టుము. తమకు తెలిసినప్పుడే వాటిని ప్రవేశపెట్టగలరు. తమ విద్యను పెంచుకొనుము. పుణ్య ఆదర్శముతో తమ వైపు ఆకర్షించుము. ప్రజలు మన వైపు వచ్చుటకు పుణ్య ఆదర్శములను నెలకొల్పుము.

ఇది ప్రతి అహ్మదీయుని బాధ్యత. ధర్మ స్వంత ప్రత్యేకతలను ప్రవేశపెట్టుటకు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనను పొందుము. అనంతరం తన పుణ్య ఆదర్శములను నెలకొల్పి ప్రపంచమును తన వైపు ఆకర్షించుము. ఇదే బోధన, ఆచరణ ద్వారా ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బానిసత్వములో వచ్చుచు పవిత్ర ఖుర్‌ఆన్, ఇస్లాం రక్షణ కార్యములో భాగస్వాములగుదుము. ప్రపంచములో నిజమైన శాంతిని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారనే స్థాపించవచ్చునని ప్రపంచానికి చెప్పగలము. ఇస్లాంను స్వీకరించని వారిని పవిత్ర ఖుర్‌ఆన్ ఒక చోట ఈ పదములలో చిత్రీకరించెను. وَقَالُوْٓا اِنْ نَّتَّبِعِ الْهُدٰى مَعَكَ نُتَخَطَّفْ مِنْ اَرْضِنَا (అల్ ఖసస్:58) వారినిట్లనుము. మేము నీతో మార్గదర్శనమును అనుసరించినచో మేము మా జన్మ స్థానము నుండి వెడలగొట్టబడుదుము. దౌర్జన్యము, బలవంత బోధన అని ఇస్లాం బోధనను విమర్శించడం లేదు. స్వీకరించనివారు ఇస్లాం బోధనను ఎందుకు విమర్శించుచున్నారనగా శాంతియుత బోధన, సామరస్య బోధన అయిన నీ బోధనను మేము అనుసరించినచో చుట్టుప్రక్కల జాతులు మమ్ములను నాశనము చేయుదురు. ఇస్లాం బోధన సోదరభావముతో కూడిన బోధన. శాంతి, సామరస్యమును స్థాపించు బోధన. శాంతి, ప్రేమను అందించు బోధన. కొన్ని ముస్లిం జాతులు ఆచరించనిచో వారి దురదృష్టము. వీరు తమ స్వార్థముల కొరకు తమ భౌగోళిక, రాజకీయ అధిపత్యము పొందుటకు అశాంతిని రేపుచున్నారు. ముస్లిం దేశముల అశాంతిలో కూడ కొన్ని పెద్ద దేశముల హస్తము యున్నది. ముస్లిముల కఠినత్వ సంస్థలు మీ ప్రభుత్వముల సృష్టి అని ఇప్పుడు పశ్చిమ మీడియాలో స్వయముగా వారి ప్రజలే అంటున్నారు. ఇరాక్ యుద్ధము తరువాత లేదా సీరియాలో పరిస్థితులను మనమే ఏర్పరచినాము. కాని ఇస్లాం పేరున ముస్లిములు లేదా ముస్లిములనబడి కఠినత్వమును, ఇస్లాం తప్పుడు బోధనను వ్యక్తపరచుచున్న వారిని నేను నిర్దోషులని అనలేను. కాని ఈ అగ్నిని రాజేయుటలో పెద్ద శక్తుల హస్తము తప్పక యున్నది. ఇప్పుడు కూడ ఒక వైపు కఠినత్వమును అంతము చేయు మాటలు మాట్లాడుచు వారిపై బాంబులు పడవేయుచున్నారు. రెండవ వైపు ఆయుధములు అందించువారు, ధనము అందించు వారు లేదా ధన చెల్లింపులు చేసేవారి తరపున ఇదంతా ఎలా జరుగుచున్నదో తెలిసి కూడ కనులు మూసుకున్నారు.

కనుక ప్రపంచ శాంతి, సంధిని నాశనము చేయుచున్నది ఇస్లాం బోధనకు విరుద్ధముగా నడచుచు క్రూరము, అశాంతకి పాల్పడుచున్నవారు కేవలం ముస్లిం వర్గములు మాత్రమే కాదు. తమ స్వార్థములకు మొదటి ప్రాధాన్యత ఇచ్చుచున్న పెద్ద ప్రభుత్వములు కూడ బాధ్యత వహించవలసిందే. ప్రపంచ శాంతి వారి దృష్టిలో పరోక్ష, ద్వితీయ స్థాయి కలిగినది. అల్లాహ్ తాలా సలాం అయినందున అతడు తన ప్రాణుల కొరకు శాంతిని ఆశించునని ఒక నిజమైన ముస్లింనకు తెలుసు. నిజమైన ముస్లిములు నిశ్చయముగా ముస్లిములే. అల్లాహ్ తాలా శాంతిని ప్రసాదించు, ప్రపంచములో శాంతి, సంధిని స్థాపించు ఆదేశములను ఇచ్చినాడని గ్రహింతురు. ఎంతో మార్గదర్శనము చేసెను. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక చోట ఇట్లనెను.

وَقِيْلِهٖ يٰرَبِّ اِنَّ هٰٓؤُلَآءِ قَوْمٌ لَّا يُؤْمِنُوْنَ ۔ فَاصْفَحْ عَنْهُمْ وَقُلْ سَلٰمٌ ؕ فَسَوْفَ يَعْلَمُوْنَ

(అజ్జుఖ్రుఫ్:89,90) అనగా అతడు ఇది అనిన సమయమును జ్ఞాపకము చేసుకొనుము. ఓ నా ప్రభువు! వీరెన్నడు

విశ్వసింతురు. కనుక నీవు వారిని పట్టించుకొనకుము. శాంతి కలుగు గాక! అనుము. వారు ఇస్లాం వాస్తవము ఏమిటో తొందరలో ఎరుగుదురు.

ఇస్లాం వ్యతిరేకుల దౌర్జన్యములను చూచి, భరించి ప్రపంచములో శాంతి ఏర్పడుటకు కేవలము నేను మీకు శాంతి సందేశమిచ్చుచున్నాను, ఇచ్చుచుందునని చెప్పుమని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఆదేశించెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఈ ఆదేశమున్నప్పుడు ప్రతి ముస్లిం కొరకు ఈ ఆదేశము ఎంతో అనివార్యము. నేడు కూడ అవే స్థితులు గలవు. ఇదే విధముగా సందేశమందించుట మన కర్తవ్యము. శాంతి, సంధి సందేశమందించుట మన విధి. ఒక నిజమైన ముస్లిం, కరుణామయుడి దాసుని గుర్తింపే ఇదని అల్లాహ్ తాలా తెలిపెను. وَاِذَا خَاطَبَهُمُ الْجٰهِلُوْنَ قَالُوْا سَلٰمًا (అల్ ఫుర్ఖాన్: 64) అనగా మూర్ఖులు వారితో జగడమాడినప్పుడు జగడమాడే బదులు మేము మీ కొరకు శాంతి ప్రార్థనలు చేయుచున్నామని అందురు.

ఇది పవిత్ర ఖుర్ఆన్ బోధన. ఇదే బోధనను ప్రతి స్థాయిలో శాంతి, సంధిని ఏర్పాటు చేయుటకు, ఇందుకు ప్రయత్నించుటకు ఆదేశించనైనది. మనలోని ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా యువకులు ఎలాంటి అధైర్యమునకు గురికాలవసిన అవసరము లేదు. ప్రపంచములో శాంతి, సంధికి మూలము ఇస్లాం మాత్రమే గలదు. శాంతి, సంధిని వ్యాపింపజేయుటకు, కఠినత్వమును అంతము చేయు బోధన పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే ఇచ్చుచున్నది.

ఈ బోధనను ప్రతి ఒక్కరు అర్థము చేసుకోవలసిన అవసరమున్నది. ఆచరించవలసిన అవసరమున్నది. ఈ బోధనను ఆచరించుము. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధించినట్లు పవిత్ర ఖుర్ఆన్ రక్షణ కార్యమును నేడు అల్లాహ్ తాలా మాకు అప్పగించినాడని ప్రపంచానికి చాటిచెప్పుము. ఇదతని అనుగ్రహము. పవిత్ర ఖుర్ఆన్ స్వచ్ఛమైన విశ్లేషణ, వివరణయే దీని భావ రక్షణ. ఇందుకు అల్లాహ్ తాలా ఈ కాలములో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపినాడు. వారిని నమ్మే అనుగ్రహము మనకు కలిగించి ఈ కార్యమునకు మనందరిని ఎన్నొకొనెను. ఈ అందమైన బోధనను ప్రపంచములో వ్యాపింపజేయు కార్యమును చేయు బాధ్యత ప్రతి అహ్మదీయునిది. ఈ బాధ్యతను నిర్వర్తించుటకు ప్రతి అహ్మదీ స్త్రీ, పురుషుడు ప్రయత్నము చేయవలెను. ప్రపంచము నేడు అగ్ని గుండము అంచున నిలబడి యున్నది. ఎప్పుడైనా పరిస్థితులు మారి అది అందులో పడవచ్చును. ఇటువంటి సమయంలో ప్రపంచమును అగ్నిలో పడకుండా రక్షంచుటకు ప్రయత్నించుట, శాంతి, సామరస్య కార్యమును చేయుట ఒక అహ్మదీ కర్తవ్యము. అహ్మదీ మాత్రమే చేయగలడు.

కనుక ఇందుకు ప్రయత్నించవలసిన అవసరమున్నది. ఈ ఉద్దేశమును పొందుటకు అన్నిటికంటే పెద్ద విషయము అల్లాహ్ తాలాతో సంబంధము ఏర్పరచుకొనుట. అతని ఎదుట మోకరిల్లుట. అతని నిష్టాపరతను అవలంభించుట. అతని నిష్టాపరతను తమ హృదయములలో కలిగించుకొనటు. అప్పుడే మనము మనలను, మన సంతానమునకు కూడ ప్రపంచమునకు కూడ శాంతి, సంధిని అందించగలము. ఇటువంటి సందర్భము, ఈ పరిస్థితుల కొరకే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے
جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار

అగ్నియే, కాని మహిమలు గల అల్లాహ్ తాలాను ప్రేమించు వారందరు ఆ అగ్ని నుండి రక్షింపబడుదురు.

ఈ మహిమలు గల, సర్వ శక్తులకు అధికారి అయిన అల్లాహ్ తాలాతో దృఢమైన సంబంధము ఏర్పరచుకోవలసిన అవసరమున్నది. అల్లాహ్ తాలాతో ఆప్యాయతలో పెరిగేందుకు మనము కృషి చేయవలెను. అల్లాహ్ మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక! ప్రాపంచికులు కూడ అల్లాహ్ తాలా పిలుపును వినే, తమను

తాము సవరించుకొను, వినాశన గుండములో పడకుండా రక్షించుకొనే అనుగ్రహము ఇవ్వుగాక! (ఆమీన్)

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఒక ప్రత్యక్ష్య అంత్యక్రియ ప్రార్థన రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివించిరి. ప్రత్యక్ష్య జనాజా గౌరవీనయులైన ఇనాయతుల్లాహ్ అహ్మదీ గారిది కాగా రెండవ జనాజా గౌరవనీయులైన మౌల్వీ బషీర్ అహ్మద్ కాలాఅఫ్ఘానా దర్వేష్ ఖాదియాన్ గారిది, మూడవ జనాజా గౌరవనీయులైన ఖానిత బేగం తల్లి గౌరవనీయులైన డా॥ తారిఖ్ అహ్మద్ ఇన్చార్జి నూర్ ఆసుపత్రి ఖాదియాన్ గారిది. హుజూర్ ఈ ముగ్గురి స్వర్గీయుల సద్గుణములను ప్రస్తావించి వారి క్షమాపణ, స్థాయిలు పెరుగుటకు దుఆ చేసిరి.

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................